


శుక్రవారం 28 మార్చి 2025 పేజీలు 05



# ఆదిలాబాద్ సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

☆ మంచిర్యాల ★ నిర్మల్ ☆ కొమురం భీం ఆసిఫాబాద్


### అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు

# పకడ్బందీగా చేపట్టాలి

**- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్**



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి సెర్ప్ సి.ఈ.ఓ. దివ్య దేవరాజన్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా గ్రామీణాభవృద్ధి, పౌరసరఫరాల శాఖ అధికారులతో ఐ. కె. పి. ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు, యూనిక్ డిజేబులిటీ ఐ. డి. గుర్తింపు కార్డుల జారీ, దివ్యాంగులకు సదరం శిబిరాల నిర్వహణ, పరికరాలు సమకూర్చడం, మరణించిన వృద్ధాప్య పింఛన్దారుల స్థానములు స్పౌజ్ లకు పింఛన్ మంజూరు, జాతీయ కుటుంబం ప్రయోజన పథకంలో అర్హులైన కుటుంబాలను గుర్తించడం, మహిళా సంఘాలకు పెట్రోల్ బంకుల నిర్వహణ, స్వయం సహాయక సంఘాలకు విద్యార్థుల ఏకరూప దుస్తులు తయారీకై కేటాయింపు, జిల్లా కేంద్రంలో మహిళ శక్తి భవన నిర్మాణం తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా వరి ధాన్యం కొనుగోలు కొరకు ఐకెపి ఆధ్వర్యంలో రబీ ధాన్యం కొరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం దివ్యాంగుల కొరకు చేపట్టిన యూనిక్ డిజేబులిటీ ఐ. డి. గుర్తింపు కార్డుల కొరకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. దివ్యాంగుల కొరకు సదరం శిబిరాలు ఏర్పాటు చేసి సహాయ ఉపకరణాలు అవసరం మేరకు సమకూర్చాలని తెలిపారు. ప్రస్తుతం పింఛన్ పొందుతున్న వయోవృద్ధులు మరణించినట్లయితే వారి స్పౌజ్ లకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా మహిళ సంఘాలకు పెట్రోలు బంక్ లు నిర్వహించేందుకు అవకాశం కల్పించి ప్రోత్సహించాలని తెలిపారు. మహిళ స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక స్వావలంబన లభించే విధంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు ఏకరూప దుస్తులు తయారీ చేసేందుకు అవకాశం కల్పించాలని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను పకడ్బందీగా అమలు చేస్తూ అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి పథకాల ఫలాలు అందే విధంగా పర్యవేక్షించాలని తెలిపారు.

మిగితా.... 2లో


### సంక్షేమ పథకాల ఫలాలు

# అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలి

**- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్**

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి సెర్ప్ సి.ఈ.ఓ. దివ్య దేవరాజన్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా గ్రామీణాభివృద్ధి, పౌరసరఫరాల శాఖ అధికారులతో ఐ.పి. ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు యూనిక్ డిజేబులిటీ ఐడి, కార్డుల జారీ, దిధ్యాంగులకు సదరం శిబిరాల నిర్వహణ, మరణించిన వృద్ధాప్య పింఛనారుల స్థానములో స్పౌజ్లకు పింఛన్ మంజూరు, జాతీయ కుటుంబ ప్రయోజన పథకంలో అర్హులైన కుటుంబాలను గుర్తించడం, మహిళా సంఘాలకు పెట్రోల్ బంకుల నిర్వహణ, స్వయం సహాయక సంఘాలకు విద్యార్థుల ఏకరూప దుస్తులు తయారీల్లె కేటాయింపు, జిల్లా కేంద్రంలో మహిళ శక్తి భవన నిర్మాణం తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా వరి దాన్యం కొనుగోలు కొరకు ఐ.కె.పి. అధ్వర్యంలో రబీ ధాన్యం కొరకు అధిక సంఖ్యలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసురోదాలని తెలిపారు. గతంలో ఐ.కె.పి. ద్వారా చేపట్టిన ధాన్యం కొనుగోలుకు సంబంధించి కమీషన్ పెండింగ్ ఉన్న ప్రాంతాలలో త్వరగా ప్రక్రియ పూర్తి చేయాలని, కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన గన్నీ సంచులను అందించాలని తెలిపారు. ప్రభుత్వం దివ్యాంగుల కొరకు చేపట్టిన యూనిక్ డిజేబులిటీ బి.డి. కార్యల కొరకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపట్టిన చర్యలపై జిల్లా కలెక్టర్ను అభినందించారు. దివ్యాంగుల కొరకు సదరం శిబిరాలు ఏర్పాటు చేసి సహాయ ఉపకరణాలు (మిగితా2లో)



### యుడిఐడి కార్డులు, ఇందిరా మహిళా శక్తి ,పెట్రోల్

# బంకుల ఏర్పాటు పై సమీక్ష సమావేశం

**నిర్మల్,సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డుల (యుడిఐడి కార్డుల) పంపిణీ కోసం అర్హుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.గురువారం హైదరాబాదు నుంచి సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి సెక్రటరీ లోకేష్ కుమార్‌తో కలిసి జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో యుడిఐడి కార్డులు, ఇందిరా మహిళా శక్తి పెట్రోల్ బంకుల ఏర్పాటు, ప్రమాద బీమా మంజూరు,ఏకరూప దుస్తుల తయారీ,తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు.సెర్ప్ సీఈఓ మాట్లాడుతూ అన్ని జిల్లాల్లో ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డులను జారీ చేసేందుకై అర్హుల గుర్తింపు ప్రక్రియను ప్రారంభించాలన్నారు.యుడిఐడి కార్డులను పొందేందుకై దివ్యాంగులకు నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు.వచ్చే విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులను పంపిణీ చేసేందుకై,ఎస్ హెచ్‌జి సభ్యులచే ఏకరూప దుస్తుల తయారీ ప్రక్రియను ప్రారంభించాలన్నారు. ఇందిరా మహిళా శక్తి పెట్రోల్ బంకులు,విద్యుత్ వాహనాల ఛార్జింగ్ కేంద్రాలు,మహిళా శక్తి బజార్‌లు ఏర్పాటు చేసేందుకు అనువైన స్థలాలను గుర్తించాలన్నారు.మహిళా శక్తి బజార్లలో ఆయా జిల్లాలలో స్థానికంగా తయారయ్యే లభ్యమయ్యే వస్తువులను, మహిళా సంఘాలచే తయారు చేయబడిన వస్తువులను ఒక చోటికి చేర్చి విక్రయించాలన్నారు.ప్రమాదవశాత్తు మరణించిన మహిళా సంఘాల సభ్యులకు సంబంధించిన భీమా డబ్బులను మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ,యుడిఐడి కార్డుల మంజూరు కోసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికే నమోదు చేసుకున్న దివ్యాంగులకు సమాచారం అందించి, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో యుడిఐడి కార్డుల నమోదు శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. యూడిఐడి కార్డుల ప్రక్రియపై సందేహాలను తొలగించేందుకు హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేశామన్నారు. మహిళా శక్తి పెట్రోల్ బంకులు, విద్యుత్ వాహనాల ఛార్జింగ్ కేంద్రాలు, ఏర్పాటు చేసేందుకై అనువైన స్థలాలను గుర్తించేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. ఇప్పటికే ఇందిరా మహిళా బజార్ ఏర్పాటుకు సంబంధించి స్థల గుర్తింపు ప్రక్రియ పూర్తయిందని, ఇందిరా మహిళా బజార్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సంవత్సరం నుంచి ఐకెపికి అదనపు వరి కొనుగోలు కేంద్రాలను కేటాయించడంతో పాటు సిబ్బందికి శిక్షణను అందించనున్నామని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, ఆర్డీవో రత్నకళ్యాణి, ఇన్ ఛార్జ్ డిఆర్డిఓ శ్రీనివాస్, మెప్మా పీడీ సుభాష్, డిఎస్ఓ కిరణ్ కుమార్, డిఎం సివిల్ సప్లయిస్ వేణుగోపాల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



### ఎస్సీ,ఎస్టీ కేసులు, ల్యాండ్ సర్వీస్ కేసులు

# ఏప్రిల్ మాసం చివరిలోగా పరిష్కరించాలి

**- జిల్లా పాలనాధికారి పని తీరు భేష్**

**- ఎస్సీ,ఎస్టీ కమీషన్ ఛైర్మెన్ బక్కి వెంకటయ్య**




**ఆదిలాబాద్ ,సూర్య మేజర్ న్యూస్**

ఎస్సీ.ఎస్టీ ,ల్యాండ్ సర్వీస్ కేసులను ఏప్రిల్ మాసం చివరిలోగా పరిష్కరించాలని ఎస్సీ,ఎస్టీ కమీషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.గురువారం తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల కమీషన్ ఛైర్మెన్ బక్కి వెంకటయ్య కలెక్టరేట్‌కు చేరుకున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటిడిఏ పీవో ఖుష్బూ గుప్తా, ఈఎస్పీ కాజల్,అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సబ్ కలెక్టర్ యువరాజ్ , డీఎస్పీ జీవన్ రెడ్డి, డిఎస్పీ ప్రశాంత్ బాజీరావ్ పాటిల్ పూలమొక్కలు అందించి స్వాగతం పలికారు.అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు.ఎస్సీ,ఎస్టీ కమీషన్ ఛైర్మెన్‌తో పాటు సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్,కుస్రం నీల దేవి,కొంకటి లక్ష్మి నారాయణ, రాంబాబు నాయక్, జిల్లా శంకర్‌లు పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల కమీషన్ ఛైర్మెన్ బక్కి వెంకటయ్య, సభ్యులు,ల్యాండ్ సర్వీస్ ఎస్సీ,ఎస్టీ ప్రత్యేక నిధి అట్రాసిటీ, ఆర్ఓఆర్ పై కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.

( మిగితా...2లో )

# అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు పకడ్బందీగా చేపట్టాలి

**- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్**



**మొదటి పేజీ తరువాయి...**

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రబీ మరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో భాగంగా ఐ.కె.పి. ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు కేటాయించేందుకు కార్యచరణ రూపొందిస్తున్నామని, ముందస్తుగా గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లు జిల్లాకు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. దివ్యాంగులకు యూనిక్ డిజేబులిటీ ఐడి కార్డులను జారీ చేసేందుకు, సదరం క్యాంపుల నిర్వహణ, పరికరాలు సమకూర్చడం కొరకు భవనాన్ని గుర్తించడం జరిగిందని, దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. వృద్ధాప్య పింఛన్ పొందుతూ మరణించిన వారి కుటుంబంలో అర్హులైన వారికి పింఛన్ మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం క్రింద కుటుంబ పెద్ద మరణించినట్లయితే వారి కుటుంబ సభ్యులను గుర్తించి పథకం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళా సంఘాలకు ఏకరూప దుస్తులు కుట్టే కార్యక్రమాన్ని అప్పగించి వచ్చే జూన్ 12వ తేదీ పాఠశాలల ప్రారంభానికి ముందే ప్రతి పాఠశాలకు పంపిణీ చేసే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లా కేంద్రంలో మహిళా శక్తి భవనం నిర్మాణం కొరకు అనువైన స్థలాన్ని గుర్తించి నిర్మాణం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, మహిళా సంఘాలలో ఎవరైనా సభ్యులు ప్రమాదవశాత్తు / సాధారణ మరణం పొందినట్లయితే వారి కుటుంబానికి బీమా వర్తించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, గ్రామీణ అభివృద్ధి, పౌరసరఫరాల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అధిక రుసుములు వసూలు చేస్తున్న మీ సేవలపై చర్యలు తీసుకోవాలి

**మంచిర్యాల టౌన్, మార్చ్ 27,సూర్య మేజర్ న్యూస్:** మంచిర్యాల జిల్లా లో అధిక రుసుములు వసూలు చేస్తున్న మీ సేవలపై చర్యలు తీసుకోవాలని ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్, పూరెళ్ల నితీష్ లు మాట్లాడుతూ మీ సేవ ల ద్వారా ప్రజలకి అందిస్తున్న సేవలకీ సంబందించి జిల్లాలోని మీ సేవ నిర్వాహకులు క్యాస్ట్,ఇన్కమ్ సర్టిఫికెట్ లాంటి సేవలకు ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అదనంగా 15రూపాయలు, ఇతర రెవేన్యూ, పౌర సేవలకి 50రూపాయాల నుండి 300రూపాయల వరకు అదనంగా వసూలు చేస్తూ ప్రజల జేబులకి చిలులుపెడుతున్నారు అన్నారు. దీనికి తోడు రెవెన్యూ అధికారులు కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ కొరకు ప్రజలు పూర్వపు కుల ధ్రువీకరణ పత్రం జిరాక్స్ జతపరుస్తున్న అదనంగా 200 నుండి 300రూపాయలు ఖర్చు అయ్యే విదంగా అడ్వకేట్ నోటరీ సెల్ఫ్ అఫిడవిట్ జతపరచాలని లేదంటే సంతకాలు చేయమని అమాయక ప్రజల జేబులకి చిల్లు పెడుతున్నారు అన్నారు. కాబ్బటి అధికంగా రుసుములు వసూలు చేస్తున్న మీ సేవ కేంద్రల యజమానులపై చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. కుల ధ్రువీకరణ పత్రం కొరకు అడ్వకేట్ నోటరీ పెట్టాలని ఇబ్బందికి గురి చేస్తున్న రెవెన్యూ అధికారులకు తగు సూచనలు చేయాలనీ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ ని కోరారు.



## ఎస్సీ,ఎస్టీ,ల్యాండ్ సర్వీస్ కేసులు ఏప్రల్ మాసంలోగా పరిష్కరించాలి

**- ఎస్సీ,ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

**మొదటి పేజీ తరువాయి.**

ఈ సందర్భంగా జిల్లాలో మునుపెన్నడూ లేనివిధంగా వినూత్నమైన రీతిలో అభివృద్ధి పథంలో జిల్లాను ముందుకు తీసుకువెళుతున్న జిల్లా కలెక్టర్ పనితీరును అభినందించారు. ల్యాండ్ సర్వీస్, అట్రాసిటీస్ పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎస్సీ ఎస్టీలకు ప్రభుత్వం కల్పిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తీరుపై జిల్లా అధికారులతో



సమీక్షించి, ఆయా శాఖలలో ఎస్సీ,ఎస్టీ కేసులు వివరాలు, శాఖలలో ఖాళీలవివరాలు,తదితర అధికారులను అడిగి తెలుసుకున్నారు. గుడిహత్నూర్ మండలంలో జరిగిన సంఘటన చాలా భాదాకరమని,ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు. ఎస్సీ ఎస్టీలకు అమలుపరుస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను శాఖల వారిగా కమిషన్ చైర్మన్‌కు పీపీటీ ద్వారా వివరించారు. సమావేశ అనంతరం ఎస్సీ, ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు రాంబాబు నాయక్, జిల్లా శంకర్, కే.నీలాదేవి, లక్ష్మీనారాయణ,తదితరులను కలెక్టర్ ఘనంగా సత్కరించారు .అనంతరం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఆదిలాబాద్ జిల్లా సహకార సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్, ఆదిలాబాద్ ఆర్ఓఆర్ పై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కమిషన్ సభ్యులు ఆర్ఓఆర్ సమస్యల గురించి దిశానిర్దేశం చేసారు. పలు సమస్యల అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్యామల దేవి ,జిల్లా సహకార అధికారిమోహన్ ,ఆర్‌డిఓ. వినోద్ కుమార్,ఆదిలాబాద్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి శ్రీధర్ రెడ్డి,జిల్లా అధికారులు, వివిధ సహకార సంఘాల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలి

**- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్**

**మొదటి పేజీ తరువాయి...**

అవసరం మేరకు సమకూర్చాలని తెలిపారు. ప్రస్తుతం పింఛన్ పొందుతున్న వయోవృద్ధులు మరణించినట్లయితే వారి స్పౌజ్లు లకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ అధికారులు తమ వదిధిలో డెత్ మార్కింగ్, పర్మనెంట్ మైగ్రేషన్ కేసులను త్వరగా పరిష్కరించాలని తెలిపారు. జాతీయ కుటుంబ ప్రయోజన పధరంలో భాగంగా కుటుంబ పెద్ద మరణించినట్లయితే 20 వేల రూపాయలు అందించడం జరుగుతుందని, ఈ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా మహిళ సంఘాలకు పెట్రోలు బంక్ లు నిర్వహించేందుకు అవకాశం కల్పించి ప్రోత్సహించాలని తెలిపారు. మహిళ స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక స్వావలంబన లభించే విధంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు ఏకరూప దుస్తులు తయారీ.చేసేందుకు అవకాశం కల్పించాలని, వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోగా సిద్ధం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు అదనపు ఆదాయాన్ని సమకూర్చే విధంగా ప్రతి మండలంలో ఒక రైస్ మిల్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఆలోచిస్తుందని తెలిపారు. గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాల ఏర్పాటును అనువైన స్థలాలను గుర్తించాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రమాద భీమా అవకాశం కల్పించడం జరిగిందని, సంబంధిత పత్రాలు సమర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను పకడ్బందీగా అమలు చేస్తూ అర్హత గల ప్రతి బబ్దిదారుడికి పధరాల ఫలాలు అందే విధంగా పర్యవేక్షించాలని తెలిపారు.



జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ రబీ వరి ధాన్యం కొనుగోలు కాల నిర్వహణలో భాగంగా బి.కె.పి. ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు ఎక్కువ సంఖ్యలో కేంద్రాలను కేటాయించేందుకు కార్యచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. దివ్యాంగులకు యూనిక్ డిజేబులిటీ ఐడి కార్డులను జారీ ప్రక్రియలో ప్రజలందరికీ తెలిపే విధంగా జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిచారు. సదరం క్యాంపుల నిర్వహణ, పరికరాలు సమకూర్చడం చర్యలతో పాటు దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. వృద్ధాప్య పింఛన్ పొందుతూ మరణించిన వారి కుటుంబంలో అర్హులైన వారికి పింఛన్ మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం క్రింద కుటుంబ పెద్ద మరణించినట్లయితే వారి కుటుంబ సభ్యులను గుర్తించి పథకం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే ప్రతి పాఠశాలకు ఏకరూప. దుస్తులు పంపిణీ చేసే విధంగా స్వయం సహాయక సంఘాల సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మహిళా సంఘాలలో ఎవరైనా సభ్యులు ప్రమాదవశాత్తు/ సాధారణ మరణం పొందినట్లయితే వారి కుటుండానికి భీమా వర్తించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సదావత్ మోతిలాల్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పౌర సరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, ఎల్.డి.ఎం. తిరుపతి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైకల్యాన్ని అధిగమించి జీవితంలో ముందుకు సాగాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

దివ్యాంగులు వైకల్యాన్ని అధిగమించి జీవితంలో ముందుకు సాగాలని, అన్ని రంగాలలో రాణించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ, అలింకో సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, అలింకో సంస్థ ప్రతినిధులు డాఎం రంజిత్ రెడ్డి, రిషిగుప్తాలతో కలిసి దివ్యాంగ విద్యార్థులకు సహాయ ఉ పకరణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులు తమ వైకల్యాన్ని అధిగమించాలని, అన్ని రంగాలలో రాణించాలని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన స్టీఫెన్ హాకిన్ పూర్తి అంగవైకల్యం కలిగి కదలలేని స్థితిలో మనోధైర్యంతో ఉత్తమ శాస్త్రవేత్తగా ఎదిగాడని, దివ్యాంగులకు ఆదర్శంగా నిలిచాడని, సాధించాలనే పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు. కొంత నుంది 70 నుండి 90 శాతం వరకు అంధత్వం కలిగి ఉంటారని, అటువంటి వారికి కంటి లెన్సు అందించి కంటి చూపు మెరుగుపర్చవచ్చని తెలిపారు. చెవుటి దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. దివ్యాంగత్వం ఉన్న వారు ఆత్మ స్థైర్యంతో ముందడుగు వేస్తూ సాధారణ ప్రజల లాగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని, పుట్టిన పిల్లలలో ఏమైనా దివ్యాంగ లోపాలు గుర్తించినప్పుడు చిన్నతనం నుండి వారికి ప్రత్యేక అవసరాలను అందించాలని తెలిపారు. ఎంతటి సమస్య ఎదురైనా ముందడుగు వేయాలని, ఎలాంటి సమస్యలు ఎదురైనా ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని, అధైర్యపడకుండా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. సైనికులుగా పని చేసి ప్రమాదాలలో కాలు, చేతులు కోల్పోయిన వారికి రోబోటిక్ అవయవాలు ఏర్పాటు చేయడంతో వారు అందరిలా సాధారణ జీవితం గడుపుతారని, ఏ సందర్భంలోను ధైర్యాన్ని కోల్పోకూడదని తెలిపారు.



అలింకో సంస్థ ద్వారా 17 లక్షల 60 వేల రూపాయల విలువ గల వినికిడి యంత్రాలు, ట్రై సైకిళ్ళు, బ్రెయిలీ కిట్లు, సి.పి. చైర్లు మొత్తం 215 ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం సమాజంలో అధునాతన పరికరాలు అందుబాటులో ఉన్నాయని, దివ్యాంగత్వం ఉన్న వారు సహాయ ఉపకరణాల ద్వారా సామాన్య జీవితం గడపవచ్చని తెలిపారు. శిబిరంలో సహాయ ఉపకరణాలు పొందిన వారు వాటిని ఉపయోగించే విధానంపై శిక్షణ పొందాలని, సంబంధిత పరికరాలలో ఏమైనా సమస్య తలెత్తినట్లయితే పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమానికి హాజరైన దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, భోజన వసతి, ఇతర సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

## రోడ్డుపై ముళ్ల పొదలను తొలగించిన ఎస్ ఆర్ ఎస్ యూత్

**చింతలమానేపల్లి, మార్చి 27, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని డబ్బా బారెగూడ మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాల సమీపంలో కౌటాల ప్రధాన రహదారిలో




ఉన్న తుమ్మ ముళ్ళ పొదలను శివరామ సాయి యూత్ వెల్ఫేర్ సొసైటి వ్యవస్థాపక అధ్యక్షుడు గుర్లె శ్రీనివాస్ ఆధ్వర్యంలో యూత్ సభ్యులు, గ్రామస్థులు తొలగించారు. మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాల వద్ద ప్రధాన రహదారిలో ముళ్ళ పొదలు ఉండడంతో ప్రయాణికులకు రోడ్డు ప్రమాదం జరగకుండా ఉండేందుకు ముళ్ళ పొదలు తొలగించినట్లు యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక్ తిరుపతి, శేఖర్, చంద్రు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నాయకులు అనిల్ గౌడ్ ప్రత్యేక చొరవ మండలంలోని మారుమూల ప్రాంతాలకు రోడ్లు -హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు

**తిర్యాని, సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అనిల్ గౌడ్ ప్రత్యేక చోరువతో



తిర్యాణి మండలంలోని అత్యంత మారుమూల ప్రాంతాలైన గుండాల, రొంపల్లి, తిర్యాని, మాణిక్య పూర్ నుండి మంగి చెలిమెల, నుండి మాణిక్య పూర్, గుండాల నుండి దంతాన్ పల్లి, మంగి ముల్కల మంద నుండి గుండాల, మంగి నుండి తాటి గూడా, ఉల్లిపిట్ట నుండి దంతన్ పల్లి, అక్కడి నుండి చింతలమాదర,వరకు గోవర్ గూడ నుండి గడలపల్లి గ్రామాలతో పాటు మండల కేంద్రానికి వచ్చే ప్రధాన రోడ్డు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, గిరిజన సంక్షేమ శాఖ ద్వారా రోడ్లు మంజూరయ్యాయి దీంతో గత కొన్ని సంవత్సరాలుగా రోడ్ల కోసం నిరీక్షిస్తున్న మారుమూల ప్రాంతాల్లోని ప్రజలకు తీపిక కబురు అందించినట్లయింది దీంతో మండల రూపురేఖలు మారనున్నాయి. ముఖ్యంగా తిర్యాణి మండల కేంద్రం నుండి గుండాల రోడ్డు ద్వారా దండపెల్లి లక్షెట్టిపేట్, జగిత్యాల, కరీంనగర్, లాంటి పట్టణాలను త్వరగా చేరుకునే అవకాశం ఉంటుంది దీంతో మండలంలోని ప్రజలంతా ఆర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇ రోడ్లకు సంబంధించి అతి త్వరలో టెండర్లు నిర్వహించనున్నట్లు సమాచారం. అనంతరం వెంటనే పనులు ప్రారంభం అవుతాయి.

### క్షయ వ్యాధిగ్రాస్తులకు

## లోక్ భారతి ఎడ్యుకేషన్ సొసైటీ చేయూత

**బేల,మార్చి 27, సూర్య మేజర్ న్యూస్ :**

బేల మండలంలోని క్షయ వ్యాధిగ్రస్థులకు లోక్ భారతి ఎడ్యుకేషన్ సొసైటీ తరపున గురువారం మండల కేంద్రంలో నిత్యావసర సరకులను జిల్లా ప్రోగ్రాం అధికారి నేషనల్ హెల్త్ మిషన్ వంశీ కృష్ణ అందజేశారు. ఈ సందర్బంగా వంశీ కృష్ణ మాట్లాడుతూ బేల పి ఎచ్ సి పరిధిలో మొత్తం 23 మంది క్షయ వ్యాధిగ్రాస్తులు ఉన్నారని అన్నారు. క్షయ




వ్యాధిగ్రస్తులకు మంచి పోషక పదార్థాలు అందజేయాలని ఉద్దేశంతో లోక్ భారతి ఎడ్యుకేషన్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ తరపున ప్రతి నెల నిత్యవసర సరుకులను ఆరు నెలల పాటు వ్యాధిగ్రస్థులకు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. క్షయ వ్యాధిగ్రాస్తులు ఎలాంటి ఆందోళన చెందాకుండా పోషక పదార్థాలను ఉపయోగించి ఆరోగ్యంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి ఎచ్ సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### రైతులకు పత్తి విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు

# తప్పకుండా రషీద్ ఇవ్వాలి - ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి

**జన్నారం, మార్చి 27, సూర్య మేజర్ న్యూస్ :**

రైతులకు ప్రతి విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు వారికి రసీదు తప్పకుండా ఇవ్వాలని ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో నకిలీ పత్తి విత్తనాల కట్టడిపై పంచాయతీరాజ్ శాఖ, రెవెన్యూ శాఖ, వ్యవసాయ శాఖ వారితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఎరువుల విక్రయ కేంద్రాల డీలరు నకిలీ పత్తి విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లో అమ్మ రాదని, ఒకవేళ దొంగచాటుగా అమ్మినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. పత్తి విత్తనాలతో పాటు గ్లైఫో సెట్, గడ్డి మందు బయట జిల్లాల నుండి ఇక్కడికి రాకుండా చెక్ పోస్టుల వద్ద ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. రైతులు పత్తి విత్తనాలు వేసుకున్న రైతులు



గ్లైఫో సెట్ గడ్డి మందు వాడటం వల్ల భూసారం తగ్గిపోవడమే కాకుండా రైతులు క్యాన్సర్ కారక జబ్బులకు లోనయ్యే అవకాశం ఉంటుందని అన్నారు. దీంతో దిగుబడి రాక నష్టపోతారని ఏమైనా సమస్య ఉంటే సంబంధిత వ్యవసాయ అధికారిని సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక వ్యవసాయ అధికారి సంగీత, ఏఎస్ఐ బిక్కులాల్, రెవెన్యూ ఇన్స్ పెక్టర్లు భానుచందర్, గంగ రాజా, వ్యవసాయ విస్తీర్ణాధికారులు అక్రముల్లా ఖాన్, త్రిసంధ్య, లవన్, కృష్ణ, దివ్య, విక్రయ కేంద్రాల డీలర్లు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు 10 వేల రూపాయల జీతాన్ని ప్రకటించాలి

### -పెరిగిన మెనూ చార్జీ 74 పైసలు, చెల్లించాలి
### -10వ తరగతి విద్యార్థులకు పెడుతున్న స్నాక్స్ ఒక్కో విద్యార్థికి యూనిట్ ఖర్చు రూ 20 చెల్లించాలి-
### - గత 8 నెలల నుండి పెండింగ్ లో ఉన్న జీతాలు, బిల్లులు విడుదల చేయాలి

**దస్తురాబాద్, మార్చ్ 26, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ మున్యాల్‌లో మధ్యాహ్న భోజనం సందేశం గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరు అయిన సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ మాట్లాడుతూ మెనూ చార్జీలు 74 పైసలు డిసెంబరు నెల నుండీ చెల్లించాల్సిందిపోయి ఇంతవరకు చెల్లించకపోవడం కేవలం




ప్రభుత్వ అధికారులు నిర్లక్షమేనని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలో మండల విద్యాధికారులు సక్రమంగా పనిచేయకపోవడం వల్ల కార్మికులకు చెల్లించాల్సిన బిల్లులు వేతనాలు పెండింగ్‌లో ఉంటున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం కార్మికుల క్షేమం కోరడం ఉత్తమాటేనని ఇలాగే కొనసాగితే తమ ప్రభుత్వంలో విద్యా వ్యవస్థ భ్రష్టు పట్టడం ఖాయమని ఎద్దేవచేశారు. 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించిన పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న సందర్భంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ,మోడల్ స్కూల్స్ సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులకు హాజరయ్యే పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి గాను ఒక్కో విద్యార్థికి యూనిట్ ఖర్చు రోజుకు రూ.15 /- గా నిర్ణయించడం వలన నిర్వహణలో భాగంగా కార్మికులు తీవ్ర నష్టానికి గురవుతున్నారు కాబట్టి కనీసం ఒక్కో విద్యార్థికి 20 రూపాయల యూనిట్ బడ్జెట్ చెల్లించాలని డిమాండ్ చేశారు. నెలల తరబడి పెండింగ్లో ఉన్న కోడి గ్రుడ్ల బిల్లులు బకాయి వేతనాలు వెంటనే చెల్లింపులు చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం యూనియన్ మండల అధ్యక్షులు సతవ్వ, ఉపాధ్యక్షులు విజయ, నాయకులు నర్సమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


### బాధిత కుటుంబాన్ని

# ప్రభుత్వం మే ఆదుకుంటుంది

### - ఎస్సీ ఎస్టీ చైర్మన్,బక్కి వెంకటయ్య

**గుడిహత్నూర్, మార్చ్,: 27 మేజర్ సూర్య న్యూస్:**

కొన్ని నెలల క్రితం అత్యాచారానికి గురైన మైనర్ బాలిక కుటుంబానికి అన్ని విధాల ఆదుకుంటామని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మిషన్,చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. గురువారం మండల కేంద్రానికి వచ్చిన ఆయనను అధికారులు,దళిత సంఘాల నాయకులు ఘన స్వాగతం పలికారు. ముందుగా అంబేద్కర్, కొమరం భీమ్, అన్నాభాహుసాఠే విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మైనర్ బాలిక కుటుంబాన్ని ఆమె ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు జరగడం బాధాకరం,



అమానుషం అనాగరిక చర్య అని అన్నారు. అమ్మాయి కుటుంబానికి కలెక్టర్ ప్రత్యేక నిధి నుండి ఆర్థిక సహాయం చేయాలని తక్షణమే కలెక్టర్ ను ఆదేశిస్తామన్నారు. ఈ కేసులో పోలీసులు 22 మంది మీద కేసులు పెట్టారో అందులో ఎవరైతే తప్పు చేశారో వారికి తప్పనిసరిగా శిక్ష పడాల్సిందేనని,తప్పు చేయని అమాయకుల మీద కేసులను వెంటనే ఎత్తివేయాలని ఎస్పీకి ఆదేశాలు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ. వినోద్ కుమార్, తాసిల్దార్ కవితా రెడ్డి, ఎంపీడీవో హైమద్ హాయ్, ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యురాలు నీలాదేవి, దళిత సంఘాల నాయకులు అల్లూరి భూమన్న, ప్రశాంత్, బడుగు గంగయ్య, ఉద్ధవ్ కాంబ్లే, డికే. నాందేవ్ , మల్యాల కరుణాకర్, ఉప్పరపు సత్యరాజ్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.




# గున్నికుంట చెరువు కబ్జాపై స్పందించిన ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు

### - ఎఫ్టీ ఎల్ లెవల్ సర్వే చేసి హద్దులు నిర్దారణ.

**బెల్లంపల్లి, మార్చి 27, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి మండలం చాకెపల్లి గ్రామంలోని గున్నికుంట చెరువు భూమిని కొందరు వ్యక్తులు యత్నించగా ఇరిగేషన్ అధికారులు స్పందించి రక్షణ చర్యలకు పూనుకున్నారు. గురువారం అధికారులు ఏఈఈ లు ప్రణీత్, సునీత, వర్క్ ఇన్స్పెక్టర్ శంకర్ లు చెరువు వద్దకు చేరుకొని ఎఫ్టీ ఎల్‌లెవల్ సర్వే చేపట్టారు. చెరువు భూమి



హద్దులు నిర్ధారించారు. చెరువును కొందరు వ్యక్తులు కబ్జా చేస్తున్నారని గ్రామానికి చెందిన ముదిరాజ్ లు,స్థానిక ప్రజలు ఇచ్చిన సమాచారం, వారు చేసిన సహకారంతోనే ఈ చెరువు భూమి ని కబ్జా కాకుండా కాపాడినట్లు అధికారులు తెలిపారు. చెరువులు కబ్జా కాకుండా వాటిని కాపాడేందుకు ప్రజలు సమాచారం అందించాలని అధికారులు కోరారు.

### మహిళ ఆర్థిక స్వావలంబన దిశగా
# ఇందిరా మహిళా శక్తి
### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, సూర్య మేజర్ న్యూస్ :**

మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా ఇందిరా మహిళా శక్తి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, మెప్మా పి.డి.మారుతి ప్రసాద్‌లతో కలిసి ఎ.పి.ఎం.లు,మండల సమాఖ్య నాయకులు, కార్యదర్శులు,సభ్యులు, ఆర్.పి.లు, సి.ఓ.లు, టి.ఎం.సి.లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అనేక కార్యక్రమాలు





చేపడుతుందని తెలిపారు. సూక్ష్మ పరిశ్రమల క్రింద 5 వేల 684 యూనిట్లు ప్రతిపాదించగా 90 శాతం గ్రౌండింగ్ జరిగిందని తెలిపారు. ఇందులో మొబైల్ ఫిష్, మిల్క్ పార్లర్లు, మేకలు, గొర్రెలు,కోళ్ళ పెంపకం ఇతర వివిధ రకాల విభాగాలతో వ్యాపార రంగంలో ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. చిన్న వ్యాపారాలతో పాటు బోర్ డ్రిల్లింగ్, కుట్టు మిషన్లు, వ్యవసాయ డ్రోన్లు, ఫ్లయాష్ బ్రిక్, కథూన్ త్రెడ్ తయారీ, పౌల్ట్రీ షెడ్లు వంటి రంగాలలో అవకాశం కల్పించడం జరుగుతుందని,ఆసక్తి గల వారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రుచికరమైన తెలంగాణ పిండి వంటల తయారీ చేపట్టినట్లయితే శిల్పారామంలో ఒక స్టాల్ ఏర్పాటు చేసేందుకు సహకరిస్తామని తెలిపారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు జీవిత భీమా, ప్రమాద భీమా సౌకర్యాలను వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం స్త్రీ నిధి పథకంలో మందమర్రి టౌన్ లెవల్ ఫెడరేషన్ సంస్థ రాష్ట్ర స్థాయి ప్రథమ స్థానంలో నిలిచినందున సంస్థ సభ్యులకు అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్టిఫికెట్ల జారీ ఆన్ లైన్ సర్వర్ డౌన్‌తో ఇబ్బందులు
### - ఈ డీ ఎం స్పందించాలి.

**బెల్లంపల్లి, మార్చి 27, సూర్య మేజర్ న్యూస్:**

మండల రెవెన్యూ కార్యాలయంలో కుల,నివాస,ఆదాయ, సర్టిఫికెట్లు జారీ కాక పోవడంతో దరఖాస్తు దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఐ టౌన్ సహాయ కార్యదర్శి కొంకుల రాజేష్ తెలిపారు. గురువారం మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ స్వయం ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకం కింద దరఖాస్తులు చేసుకునేందుకు కులం,ఆదాయ ధృవీకరణ పత్రాలు ప్రజలకు అత్యవసరమన్నారు. మండల కార్యాలయంలో ధృవీకరణ పత్రాల కోసం దరఖాస్తులు పెట్టుకున్న ఆన్ లైన్ సైట్ పనిచేయక మండల అధికారులు సర్టిఫికెట్లు జారీ చేయడంలేదన్నారు. ఇప్పటికీ ఒక్క బెల్లంపల్లిలోనే 2290మంది ప్రజలు ధృవీకరణ పత్రాల కోసం మండల రెవెన్యూ కార్యాలయంలో దరఖాస్తులు చేసు కున్నారని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్, లేదా ఈడీఎం వెంటనే స్పందించి ఆన్ లైన్ సర్వర్ పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని యెడల పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కావున రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ చొరవ చూపి ఈ సైట్లను వెంటనే పునరుద్ధరించి పెండింగ్ లో ఉన్న అప్లికేషన్స్ ని వెంటనే జారీ చేయవలసింది గా కోరుతూ అలాగే రాజీవ్ యువ వికాసం అప్లికేషన్ గడువు కూడా పొడిగించాల్సిందిగా కోరడం జరుగుతుంది.

## ఏఐ భోదనతో విద్యార్థులకు ఎంతో మేలు
### - ఎంఈఓ విజయ్ కుమార్

**జన్నారం, మార్చి 27, సూర్య మేజర్ న్యూస్ :**

విద్యార్థులకు ప్రాథమిక విద్య దశ ఎంతో కీలకమని ఈ దశలో విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ బోధన ఎంతో మేలు చేస్తుందని మండల విద్యాధికారి విజయ్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని పొనకల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలతో పాటు జన్నారం ప్రాథమిక పాఠశాల, ఇంధన్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొత్తపేట (బి) ప్రాథమిక పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ బోధన కార్యక్రమాన్ని ఎంఈఓ విజయ్ కుమార్



ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ విద్యారంగంలో కృత్రిమంగా పాత్ర పోషిస్తుందన్నారు. విద్యార్థులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇప్పటికే మురిమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏఐ బోధనను ప్రారంభించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో పొనకల్ బాలికల ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధాన పాధ్యాయులు పద్మజ, ఇంధన్ పెల్లి ఉన్నత పాఠశాల హెచ్ఎం రాజేందర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.విజయ కుమారి, ఉపాధ్యాయులు జయమణి, సుధాకర్, మణికంఠ శర్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు
### - డీఎస్పి ఎల్ జీవన్ రెడ్డి

**ఆదిలాబాద్ మార్చ్ 27,సూర్య మేజర్ న్యూస్**

గ్రామ అభివృద్ధి పేరుతో చట్ట వ్యతిరేకంగా ఎవరివద్దనైనా గ్రామ అభివృద్ధి కమిటీలు, వ్యక్తులు కానీ డబ్బులు వసూలు చేసిన వారిపై




ఎక్స్టార్షన్ కేసులు నమోదు చేయబడతాయని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు చట్ట వ్యతిరేకంగా ప్రైవేటు సంస్థలు, వీడీసీలు ఎవరైనా డబ్బులు వసూలు చేసిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. శనివారం జైనథ్ మండలం సాంగవీ గ్రామం శివారు పెన్గంగా నుండి ప్రభుత్వ పనుల నిమిత్తం ట్రాక్టరు లో ఇసుక తీసుకువెళ్తుండగా సాంగ్వి విలేజ్ డెవలప్మెంట్ కమిటీ పేరుతో చక్రి అను వ్యక్తి 300 రూపాయలు బలవంతంగా ట్రాక్టర్ డ్రైవర్ వద్ద నుండి తీసుకున్నట్లు, ట్రాక్టరు డ్రైవర్ షఫీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఎవరైనా విలేజ్ డెవలప్మెంట్ కమిటీ పేరుతో ఇసుక ట్రాక్టర్లు, టిప్పర్ల వద్ద కానీ అక్రమ వసూళ్ళకు పాల్పడినట్లయితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. ఇతనిపై క్రైమ్ నెంబర్ జైనథ్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

## ఎస్సీ ఎస్టి కమిషన్ చైర్మన్ కలిసిన తిర్యాణి మండల పిఏసిఎస్ చైర్మన్ శ్రీనివాస్

**తిర్యాణి, సూర్య మేజర్ న్యూస్**

తిర్యాని మండల అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని గురువారం రోజున ఆదిలాబాద్ కు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టి కమిషన్ చైర్మన్ భక్తి వెంకటయ్యను కలిసి వినతి పత్రాలు అందజేశారు. అనంతరం పిఏసిఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్ మాట్లాడుతూ తిర్యాని




మండలంలోని రోడ్లు మౌలిక వసతుల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని కమిషన్ చైర్మన్ వెంకటయ్యని కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగిందని తెలిపారు. మండలంలోని ఆదివాసుల ఆరాధ్య దైవం అరటి పల్లి స్టేజి వద్ద కొలువైన శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధి కోసం నిర్ధులు విడుదల చేయవలసిందిగా కోరుతూ అడివి ప్రాంతంలో కొలువైన రాలకుచ్చ భీమన్న ఆలయానికి ప్రత్యేక నిధులు విడుదల చేయాలని కోరడం జరిగిందని తెలిపారు దీనికి ఆయన సానుకూలంగా స్పందించినట్లు చైర్మన్ శ్రీనివాస్ పేర్కొన్నారు.

## ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి
### - షణ్ముఖ ఆసుపత్రి పై చర్యలు తీసుకోవాలి
### - డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లకి వినతి

**కాగజ్‌నగర్ ,సూర్య మేజర్ న్యూస్**

కాగజ్‌నగర్ పట్టణ కేంద్రంలో పుట్టగొడుగుల లాగ ప్రైవేట్ ఆసుపత్రులు పుట్టుకొస్తున్నాయి, విచ్చలవిడిగా రోగుల వద్ద నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు, మొన్న కిమ్స్ ఆస్పత్రి నిన్న శైలజ ఆస్పత్రి నేడు షణ్ముఖ ఆస్పత్రిలో సర్జరీ చేస్తుండగా యువకుడు మృతి చెందాడు,



గతం లో శైలజ కిమ్స్ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలు మృతి చెందారు, ప్రైవేట్ ఆస్పత్రిలో మరణాలు జరుగుతున్న జిల్లా వైద్యశాఖ అధికారులు తనిఖీలు చేయడం లేదు, ఆ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవడం లేదు, దానితో ఈ ప్రైవేట్ ఆసుపత్రిలు అధిక దోపిడికి పాల్పడుతున్నాయి స్కానింగ్ సెంటర్లలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు అడిగేవాడు లేకపోవడంతో ఈ ప్రైవేట్ ఆస్పత్రులు ప్రజల ప్రాణాలను లెక్కచేయకుండా వారికి సరైన వైద్యం అందించకుండా దోపిడీకి పాల్పడుతున్నారు,అని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లకి వినతి పత్రం అందించారు, ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలని కోరారు సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల స్పందించి హాస్పటల్లపై తక్షణమే వైద్య శాఖ అధికారి ద్వారా తనిఖీలు నిర్వహిస్తామని అన్నారు, సౌకర్యాలు లేని అధిక ఫీజులు తీసుకుంటున్న ప్రైవేట్ హాస్పటల్లపై చర్యలు తీసుకుంటామని అన్నారు,వినతిపత్రం అందించిన వారిలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గెడం టికానంద్, గొడిసెల కార్తీక్, ఉన్నారు.

## ఘనంగా ఆల్ఫోర్స్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

**మంచిర్యాల టౌన్, మార్చ్ 27,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజీ రోడ్‌లో గల ఆల్ఫోర్స్ ఇంటర్నేషనల్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు స్థానిక పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంకి ముఖ్య అతిథిగా హాజరైనా పాఠశాల అధినేత నరేందర్ రెడ్డి జ్యోతి




ప్రజ్వలన చేసి,సరస్వతి దేవి చిత్ర పటానికి పూల మాల వేసి విద్యార్థులు ను ఉదేశించి మాట్లాడారు. విద్యార్థులు బాల్యం నుండి క్రమశిక్షణ అలభరుచుకోవాలని కోరారు. విద్యార్థి దశ నుండే పెద్దల పట్ల గౌరవ మర్యాదలతో మెలగడం నేర్చుకోవాలని అన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలు ను అతి గారాబం చేసి వారి భవిష్యత్తు పాడుచేయొదని కోరారు. ఏ ఉపాద్యాయుడు పిల్లలు ను దండించాలని చూడరని, విద్యార్థి బాగు కోసమే ఉపాధ్యాయులు ఆలోచిస్తారని అన్నారు. విద్యార్థులు ఆటపాటాల తో వచ్చిన వారిని అలరించారు. పలు నృత్యలు వచ్చిన వారిని ఆకర్శించాయి. ఈ సందర్భంగా పలు అటల పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నరేందర్ రెడ్డి బహుమతలు ప్రధానం చేశారు.

## వారసంతకు వేలం పాట.

**బేల, మార్చి 27, సూర్య మేజర్ న్యూస్ :**

మండల కేంద్రంలో ప్రతి బుధవారం నిర్వహించే వారసంతకు వేలం పాట గురువారం గ్రామపంచాయతీ ఆవరణలో ఎంపీడీవో మహేందర్ కుమార్,ఎంపీఓమహేష్ కుమార్ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన వేలం పాటకు పలువురు వేలంపాటలో పాల్గొనగా బేల గ్రామానికి చెందిన బండారి రాకేష్ ఎనిమిది లక్షల 75 వేలకు వరసంతను సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా మండల ఎంపిఓ మహేష్ కుమార్ మాట్లాడుతూ బుధవారం నిర్వహించే వారసంతాలో మంచినీటి తో పాటు మౌళిక వసతులు కల్పిస్తామన్నారు. ఈ వారసంత వేలం పాటలో సొంతం చేసుకున్న వ్యక్తికి సంవత్సరం పాటు సంత నిర్వాణ ఉంటుందని అన్నారు. నిబంధనలకు లోబడి వ్యాపారస్తుల వద్ద నుండి నగదు వసూలు చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముజ్గి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ మార్చి 27, సూర్య మేజర్ న్యూస్.**

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వైద్యాధికారులను ఆదేశించారు.గురువారం నిర్మల్ గ్రామీణ మండలం ముజ్గి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నీ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.



బయోమెట్రిక్ హాజరు, ఇన్ పేషేంట్ వార్డు, ఆయుష్ క్లినిక్, డ్రగ్స్ స్టోరూం లను సందర్శించి, రిజిస్టర్లను పరిశీలించారు. అందిస్తున్న వైద్య సేవలు, రోగులకు లభిస్తున్న సదుపాయాలపై వైద్యులకు, సిబ్బందికి పలు సూచనలు చేసారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని ఆదేశించారు. వైద్యం కోసం వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని వసతులు కల్పించాలని, ఆసుపత్రుల్లో సరిపడినన్ని బెడ్లు, మందులు, ఇతర వైద్య పరికరాలు అందుబాటులో ఉండాలని సూచించారు. అందిస్తున్న వైద్యచికిత్సలు, మందులను రోజువారీగా రిజిస్టర్ లలో నమోదు చేయాలన్నారు. వైద్యులు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలనను పాటించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆసుపత్రిలో నిరంతరం పరిశుభ్రతను పాటించాలని, ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.అనంతరం చికిత్స కోసం వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడుతూ, ఆసుపత్రిలోని సౌకర్యాలు, అందిస్తున్న చికిత్సల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ రాజేందర్, వైద్యశాఖ అధికారులు శ్రీనివాస్, రవీందర్, తహసీల్దార్ సంతోష్, ఎంపిడిఓ గజానంద్, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రాపర్తి రవీందర్

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**



ఆసిఫాబాద్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సీనియర్ న్యాయవాది రాపర్తి రవీందర్ ఎన్నికయ్యారు. గురువారం జిల్లా కేంద్రంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఎన్నికల అధికారి పీసీ జైన్, సహాయ ఎన్నికల అధికారి నికోడే రవీందర్ పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్ష పదవి పోటీల్లో బోనగిరి సతీష్ బాబు, రాపర్తి రవీందర్ ఉండగా సతీష్ బాబు పై 10 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 46 ఓట్లు పోలుకాగా రవీందర్ కి 28 వచ్చాయి. సతీష్ బాబుకు 18 ఓట్లు వచ్చాయి. రవీందర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గెలుపొందినట్లు ఎన్నికల పరిశీలకులు ప్రకటించారు. వరుసగా రెండోసారి రవీందర్ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా న్యాయవాదులు రవీందర్ ను అభినందించారు. ఉపాధ్యక్షులుగా చంద్రకుమార్ ప్రధానకార్యదర్శి ఎం చరణ్ సంయుక్త కార్యదర్శి ఎల్ నగేష్ కోశాధికారి .ఎం రామకృష్ణ గ్రంథాలయం కార్యదర్శి కుమారం లాల్ షా.మహిళ ప్రతినిధి ఆర్ .గాయత్రి మధురిమ క్రీడలు సాంస్కృతిక కార్యదర్శి. కె కిషోర్ కుమార్‌లు ఎన్నికైనారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**వాంకిడి మార్చి 27,సూర్య మేజర్ న్యూస్**

వాంకిడి మండల కేంద్రంలోని కేబి నగర్ కాలనీలో రూ.5 లక్షలతో మంజూరైన సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు గుర్నులె నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయిలో అనేక అభివృద్ధి పనులు చేపడుతుందని అన్నారు. సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల వారికి లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు దుర్గం ప్రశాంత్, నియోజకవర్గ అధ్యక్షుడు దుర్గం జీవన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రైతు రుణమాఫీ, రైతు భరోసా లబ్ధిదారుల వివరాలను ప్రదర్శించుటకు ఫ్లెక్సీ తయారీదారుల నుంచి టెండర్ల ఆహ్వానం - జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.



**నిర్మల్ మార్చి 27, సూర్య మేజర్ న్యూస్.**

రైతు రుణమాఫీ, రైతు భరోసా లబ్ధిదారుల వివరాలను ప్రదర్శించుటకు ఫ్లెక్సీ తయారీదారుల నుంచి టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ గురువారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.గ్రామాలలో రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాలలో లబ్ధి పొందిన వారి వివరాలను గ్రామపంచాయతీ కార్యాలయాలు, ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలలో ప్రదర్శించేందుకై ఫ్లెక్సీ తయారీదారుల నుంచి టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. 6ఐ3 సైజులలో ఒక ఫ్లెక్సీలో దాదాపు 35 నుంచి 40 మంది రైతుల పేర్లు ప్రచురించవలసి ఉంటుందన్నారు. దాదాపు 2000 ఫ్లెక్సీలు అవసరమగునని, ఒక్కో ఫ్లెక్సీ గరిష్ట ధర 350 రూపాయలుగా నిర్ణయించామన్నారు. ఆసక్తి గలవారు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, నిర్మల్ పేరు మీద పదివేల రూపాయల డీడీ ని (ఎస్బిఐ బ్యాంకు) తీసి సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయాల ప్రాంగణంలోని మొదటి అంతస్తులో గల 27వ నంబరు జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఈనెల 27వ తేదీ నుంచి 29వ తేదీ మధ్యాహ్నం 2 గంటల లోపు అన్ని పని వేళలలో జీఎస్టీ పత్రాలతో కలిపి సమర్పించాలని తెలిపారు. 29వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు టెండర్ దాఖలు చేసిన వారందరి సమక్షంలో టెండరు ఖరారు చేయబడునని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ట్రాఫిక్, డ్రంక్ అండ్ డ్రైవ్ వలన జరిగే రోడ్డు ప్రమాదాల కారణాలపై ప్రత్యేక దృష్టి - డా.జి.జానకి షర్మిల

**నిర్మల్ మార్చి 27, సూర్య మేజర్ న్యూస్.**

ఇటీవల జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల జిల్లాలో ట్రాఫిక్ నియంత్రణ పై, రోడ్డు ప్రమాదాలపై, రోడ్డు ప్రమాదాలు జరిగే కారణాలపై ప్రత్యేక దృష్టి సారించి పలుమార్లు జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం




నిర్వహించటం జరిగింది. ఇందులో భాగంగానే రెండు రోజుల క్రితం ట్రాఫిక్ నియత్రణ సామాగ్రిని అన్ని పోలీస్ స్టేషన్లు కు సరఫరా చేయటం జరిగింది.రాత్రి వేళల్లో హోటళ్లలో,డాబాల్లో మద్యం సేవించి వాహనాలు నడపటం వాళ్ళ వలన ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి అని గ్రహించి, ఇందులో భాగంగానే మంగళ వారం రోజు రాత్రి డాబాలపై ఆకస్మిక తనిఖి నిర్వహించటం జరిగింది. అదేవిధంగా ఈ రోజు రాజేష్ మీన నేతృత్వంలో నిర్మల్ రూరల్ మండల్ గ్రామం రాణాపూర్‌లో రిలయన్స్ పెట్రోల్ బంకు దగ్గర మరియు గ్రామంలోని రోడ్డుపై గల హోటల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించినారు. అడే చందు వద్ద రూపాయలు 73187 విలువగల 104 లీటర్ల మందు బాటిళ్లు సీజ్ చేసి కేసు చేయటం జరిగింది.

## నల్లాలు బిగించి నాలుగేళ్లవుతుంది- యెలగతి సుచిత్

**వాంకిడి మార్చి 27,సూర్య మేజర్ న్యూస్**

వాంకిడి మండల కేంద్రంలోని పెరుకవాడ, మండోకర్వాడల్లో మిషన్ భగీరథ నల్లాలు బిగించి నాలుగేళ్లు అవుతున్నా నీటి సరఫరను ప్రారంభించకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారని



బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి యెలగతి సుచిత్ ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించి నీటి సమస్యపై మాట్లాడారు. మిషన్ భగీరథ నీటి సరఫర చేయాలని ఏఈ శైలెందర్ దృష్టికి సమస్యను పలుమార్లు తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించకుంటే ఖాళీ బిందెలతో ఎంపిడివో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. సమావేశంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు వికాస్, ఉపాధ్యాక్షుడు దేవకరి సాయి, కార్యదర్శి దుర్గం అక్షయ్ పాల్గొన్నారు.

## మాజీ సర్పంచుల హౌస్ అరెస్ట్

**బెజ్జూర్,మార్చి 27,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో గురువారం మాజీ సర్పంచులు పొర్తెట్టి రవి,తిరుపతి,తొర్రెం శంకర్ లను హౌస్ అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ ప్రవీణ్ తెలిపారు.ఈ సందర్భంగా శుక్రవారం చలో అసెంబ్లీ కార్యక్రమం ఉండగా తమను అన్యాయంగా అరెస్టు చేశారని వారు పేర్కొన్నారు.మాజీ సర్పంచుల హయాంలో చేసిన పనులకు బిల్లులు చెల్లించనందున ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే తమకు బిల్లులు చెల్లించాలని కోరుతూ అసెంబ్లీ ముట్టడికి బయలుదేరబోయే తమను పోలీసులు అరెస్టు చేశారని తెలిపారు.తమకు రావలసిన బిల్లులు చెల్లించాలని వారు కోరారు.

## తాజా మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టు

**దస్తూరాబాద్ మార్చి 27 సూర్య మేజర్ న్యూస్ :**

పెండింగ్ బిల్లులు చెల్లించమని సర్పంచులు చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని తలపెట్టిన క్రమంలో ఆ కార్యక్రమానికి వెళ్ళకుండా తాజామాజీ సర్పంచులను గురువారం ఎస్ ఐ అశోక్ ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్టయినవారిలో తాజామాజీ సర్పంచులు రాజమణి శివయ్య, ప్రభాకర్, భూమేష్,బిల్ సింగ్,అంజన్న, నిరోషా లక్ష్మి రాజం,సత్యం,పోషలింగు, సురేష్,లు తదితరులు ఉన్నారు.

## విశ్వహిందూ పరిషత్ ఖండ కమిటీ సమావేశం

**మందమర్రి, మార్చ్ 27, సూర్య మేజర్ న్యూస్.**

విశ్వహిందూ పరిషత్ బెల్లంపల్లి ప్రఖండ కార్యదర్శి మిట్ట శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం బుచ్చయ్యపల్లి గ్రామంలో ఖండ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మిట్ట శ్రీనివాస్ మాట్లాడుతూ హిందూ అమ్మాయిలను చేరబట్టి మతమార్పిడి చేసే దుర్మార్గుల విషయంలో కఠినంగా ఉండాలన్నారు. మాయ మాటలు చెప్పి మత మార్పిడికి పాల్పడే దుండగులకు తగిన బుద్ధి చెప్పే విషయంలో ముందుండాలని సూచించారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో హిందూ దేవాలయాలపై దాడులు పెరిగిపోతున్నాయని, హిందూ ధర్మ పరిరక్షణలో భాగంగా యువత దేశ భక్తి, దైవభక్తి కలిగి హిందూత్వ పరిరక్షణకై పాటుపడాలని సమాజంలో హిందువుల పైన జరుగుతున్న పలు సందర్భాలను వివరించారు. రానున్న రోజుల్లో పేద ధనిక అగ్రవర్ణాల భేదం లేకుండా హిందువులంతా సంఘటితమై నిలబడాలని, యువకులు, ప్రజలు అందరు దేశ శ్రేయస్సు కొరకు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాణావేన రాజు, బుడిమే విజయ్ కుమార్, రాజూరి రాజయ్య, పందిర్ల రమేష్, తోకల రమేష్, మేకల పవన్, బండ్ల పవన్, జంభోజు సాయి, అన్న శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆచూకీ తెలుపగలరు

**కాగజ్‌నగర్, సూర్య మేజర్ న్యూస్**



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణం లోని అశోక కాలనీకి చెందిన గాజుల రాజేష్ తండ్రి పేరు దుర్గయ్య వయస్సు 40 సంవత్సరాలు ఇతను తేదీ 24.03.2025 రోజున కాగజ్ నగర్ నుండి మంచిర్యాల లో గల ప్రభుత్వ ఆసుపత్రికి చేయి విరిగి నందుకు ట్రీట్ మెంట్ కోసం వెళ్లి మళ్ళీ తిరిగి ఇంటికి రాలేదు ఇతని కోసం కుటుంబ సభ్యులు వెతుకుతున్నారు. ఎవరైకైన కనిపిస్తే ఈ సెల్ నంబర్లుకి 9502089140 6281979485 ఫోన్ చేయగలరనీ కుటుంబీకులు తెలిపారు.

## విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఆధునికరణ పనులు

**దస్తురాబాద్, మార్చ్ 27 సూర్య మేజర్ న్యూస్ :**

మండల కేంద్రంలోని విద్యుత్ సబ్స్టేషన్లో ఆధునీకరణ పనులు చేపడుతున్నట్లు విద్యుత్ ఏఈ తుమ్మనాల శ్రీనివాస్ తెలిపారు. విద్యుత్ సబ్ స్టేషన్ను గురువారం సివిల్ ఇంజనీర్ సభ్యులు సందర్శించారు ఈ సందర్భంగా విద్యుత్ సబ్స్టేషన్లో చేపట్టవలసిన పనులపై గుత్తేదారుకు సూచనలు చేశారు నూతనంగా పవర్ ట్రాన్స్ఫార్మర్, పి టి ఆర్, విసిబిల ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజనీర్ ఈ ఈ జనార్ధన్, ఏఈ లింగయ్య విద్యుత్ సిబ్బంది సత్యనారాయణ ప్రేమ్ నజీర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

